క్లుప్తంగా

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. పట్టణంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 80వ రోజు కొనసాగాయి. దీక్షలో న్యాయవాదులు గంగారెడ్డి, అర్జున్ రాండర్, అడ్లూరి శ్రీనివాస్, చంద్రకాంత్ కూర్చున్నారు.

అనాథ చిన్నారులకు చేయూత



నవీపేట: మండలంలోని పోతంగల్ గ్రామానికి చెందిన అనాథ చిన్నారులకు సదానంద్ రైస్ మిల్ యజమాని అశోక్ బుధవారం రూ. 15,500ల నగదును అందజేశారు. సాటాపూర్ సర్పంచ్ ఎకార్ పాష, గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెండోరాలో వైద్య శిబిరం



బాల్కొండ: మెండోరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళల ఆరోగ్యం కోసం మెగా హెల్త్ క్యాంపు ఎంపీపీ సుకన్య ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జెడ్పీటీసీ తలారి గంగాధర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో చంద్రమోహన్, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

స్థలాల పరిశీలన



మాక్లూర్: మండలంలోని ఒడ్డెట్‌పల్లి గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయుటకు స్థలాన్ని గుర్తించగా.. బుధవారం సంబంధిత స్థలాన్ని సర్పంచ్ రామడోళ్ల సుధ రాజేశ్వర్, సర్వేయర్‌తో సర్వే చేయించారు. త్వరలో గ్రామంలోని నిరుపేదలకు స్థలాలు పంపిణీ చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, ఒడ్డెటమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రవి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రామడోళ్ల ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ అరుణ్, తిరుమల్ శేఖర్‌రావు ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగిజావాను అల్పాహారంగా పంపిణీ చేశారు. వచ్చే 5 సంవత్సరాలపాటు ప్రతి వేసవిలో వారానికి ఒకసారి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కృషి చేస్తామని జిల్లా కో ఆర్డినేటర్ నర్సింహారెడ్డి అన్నారు. సర్పంచ్ ఎనుగంటి శంకర్‌గౌడ్, ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి



బోధన్: రాజ్యాంగం కల్పించినబడిన హక్కులను కాపాడుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బోధన్ సబ్ డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్‌లో 'ఫాసిజం- ప్రమాదంలో భారతదేశం' అంశం పై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు పడాల శంకర్, కుమార్, ఇర్షాద్, ఎజాజ్, భూషణ్,రాము, గంగాధర్, శ్రీను, రాజులు పాల్గొన్నారు.

స్త్రీ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బోధన్‌లో మాట్లాడుతున్న పీఆర్‌టీయూ నేతలు



బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

సాక్షి నెట్‌వర్క్: బోధన్: మహిళల సంక్షేమం, అభ్యున్నతి, ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోధన్‌లో నియోజకవర్గ మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీ నిధులను జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, మున్సిపల్‌చైర్ పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్‌లతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం షకీల్ మాట్లాడుతూ.. నియోజక వర్గం పరిధిలోని మహిళాల సంఘాలకు రూ. 17కోట్ల 50 లక్షల వరకు వడ్డీ రాయితీని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత పాల్గొని, మాట్లాడారు. అనంతరం మెప్మా మహిళ సంఘాలకు వడ్డి లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, జడ్జిలు నసీమా సుల్తానా, దీప్తిలను సత్కరించారు. నందిపేట మండలంలోని శాపూర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. బోధన్ ఆర్డీవో ఆఫీసులో మహిళా ఉద్యోగులను ఆర్డీవో రాజేశ్వర్, ఏవో ముంతాజుద్దీన్, ఉద్యోగులు సన్మానించారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో జీపీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులను, ప్రజాప్రతినిధులను, మహిళా పారిశుధ్య సిబ్బంది, వివిధ విభాగాల్లో పనిచేసే మహిళలను సన్మానించారు. అలాగే చీరలు సహా ఇతర బహుమతులు అందజేశారు.



మాణిక్‌భండార్‌లో సదస్సును ప్రారంభిస్తున్న సభ్యులు



మెండోరా మండలకేంద్రంలో..



బోధన్ ఆర్డీవో ఆఫీసులో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్, ఉద్యోగులు



ఆర్మూర్ పట్టణంలో..



శాపూర్ గ్రామంలో..



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో..



కల్లూర్కి ప్రభుత్వ పాఠశాలలో..



ముప్కాల్ మండల కేంద్రంలో..



మామిడిపల్లి గ్రామంలో..



మోస్రా మండల కేంద్రంలో..



రుద్రూర్ మండలకేంద్రంలో..



నవీపేట మండల కేంద్రంలో..



వర్ని మండల కేంద్రంలో..

అటెన్షన్ ప్లీజ్..

మూలమలుపులో ప్రమాదకరంగా గుంత



నవీపేట: నవీపేట నుంచి కమలాపూర్‌కు వెళ్లే రహదారిపైగల మూలమలుపు వద్ద గుంత ప్రమాదకరంగా ఏర్పడింది. వాహనదారులు గుంతలను పూడ్చాలని పలుమార్లు ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రోడ్డుపై గుంతను పూడ్చాలని వాహనదారుల కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: రామ్మోహన్, డీఈఈ, ఆర్‌అండ్‌బీ

ఫోన్ నంబర్ : 9573716963

ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రుద్రూర్‌లో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ..



ఆర్మూర్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అక్కపల్లి సుజాత అన్నారు. రుద్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం మహిళలకు 8 రకాల వ్యాధులపై పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. అనంతరం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీని, మహిళ వైద్య సిబ్బందిని సన్మానించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ...

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అర్బన్‌హెల్త్ సెంటర్‌లో బుధవారం 'ఆరోగ్య మహిళ' కార్యక్రమ గోడపత్రులను మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత ఆవిష్కరించారు. రాష్ట్ర పరిశీలకులు అమర్ సింగ్‌నాయక్, అడిషనల్ డైరెక్టర్, జిల్లా వైద్యాధికారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ రామాలయంలో హోమం



రుద్రూర్: మండల కేంద్రంలోని సీతారామాలయం పునఃనిర్మాణం కోసం బుధవారం అఘోర హోమం, సంప్రోక్షణ నిర్వహించారు. ఆలయాన్ని జీర్ణోద్ధరణ, పునఃనిర్మాణానికి 18న భూమిపూజ చేయనున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయ పునఃనిర్మాణం కోసం రూ.40లక్షల మంజూరు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

■ శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళాలు

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం మండల పరిషత్ అధ్యక్షుడు కొండెంగల శ్రీనివాస్ రూ.25వేలు, వైస్ ఎంపీపీ ఇమ్రాన్‌ఖాన్ రూ.10 వేలు, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ రూ.25వేలు, ఎంపీటీసీ బాబా రూ.10 వేలు ఉత్సవ కమిటీ చైర్మన్ కందగట్ల రాంచందర్‌కు అందించారు.

■ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూటౌన్: పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

■ ఆలయ నిర్మాణానికి రూ.3లక్షల విరాళం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో నిర్మించనున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి బుధవారం ముగ్గురు దాతలు బద్దం రాజశేఖర్‌రెడ్డి, జడల కిషన్, జడల మణికంఠ కలిసి రూ. 1 లక్ష చొప్పున, మొత్తం రూ. 3లక్షలు విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మాజీ కౌన్సిలర్ రాజబాబు అందజేశారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరి శ్రీనివాస్, ప్యాట్ల రమేశ్ పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలువురు లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను బుధవారం ఎంపీపీ లావణ్య పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ బూస సునీత, బీఆర్‌ఎస్ నేతలు ప్రవీణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక..

■ ముస్లిం మైనార్టీ కమిటీ..



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుధవారం ముస్లిం మైనార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షాదుల్లా, ఉపాధ్యక్షుడిగా నసీరుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా మహబూబ్, యాసిన్, షరీఫ్, సాజిత్, అక్బర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మెండోరాలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు..



ఆంధ్రనగర్‌లో..

భీమ్‌గల్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సన్న రూ.కోటి 25లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని ఇంద్రానగర్, జోజిపేట్ గ్రామాలలో సర్పంచు నాయుడు రామారావు సీసీ రోడ్డు పనులను ప్రారంబించారు. స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వర్ని: మండలంలోని శ్రీనగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మోస్రాలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములుతో కలిసి ప్రారంభించారు. ఎంపీడీవో భారతి, రైతు బంధు మండల అధ్యక్షుడు శ్రీరాములు, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనగర్‌లో..

మహిళలకు రక్షణ కరువు



బోధన్‌లో నిరసన తెలుపుతున్న వైఎస్‌ఆర్‌టీపీ నాయకులు

బోధన్: రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణ కరువైందని, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైగింక వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నా, రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సత్యవతి ఆరోపించారు. స్త్రీలపై కొనసాగుతున్న హత్యాచారాలకు నిరసనగా బుధవారం పార్టీ శ్రేణులు పట్టణంలో నల్ల రిబ్బన్‌లు, ప్లకార్డులతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పార్టీ అధినేత్రి షర్మిల పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అంతకు ముందు తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల ప్రతినిధులు యూనుస్, జగన్‌గౌడ్, నాయకుఉల స్వప్న, సైదమ్మ, గంగామణి, సాహెరా, గౌసియా బేగం, ఖమర్, హైదర్, శ్రీనివాస్, ప్రభాకర్, పోచయ్య, అశోక్‌లు పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు తైబజార్ వేలం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని తైబజార్, పశు వధశాల వేలం గురువారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బల్దియా కార్యాలయంలో వేలం నిర్వహించనున్నామని తెలిపారు.

■ రేపు జిల్లా సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలు పాఠశాల క్రీడామైదానంలో ఈ నెల 10నుంచి మినీ-జూనియర్ (అండర్-12) బాల, బాలికల సాఫ్ట్‌బాల్ జిల్లా టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ దుర్గారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2011 తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. పాల్గొనే జట్లు ఉదయం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్, కోచ్ నరేష్‌కు రిపోర్ట్ చేయాలన్నారు.

■ 14న బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

బోధన్: బోధన్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 14న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి గంగాధర్‌గౌడ్, అసిస్టెంట్ అధికారి బానోత్ రమేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 12న నామినేషన్‌ల ఉపసంహరణ, 14న ఉదయం పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

■ 13న నవీపేట సంతలకు వేలం

నవీపేట: మండల కేంద్రంలో ప్రతి శుక్ర, శని వారాలలో నిర్వహించే కూరగాయలు, మేకల సంతలకు ఈనెల 13న వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఆసోల్ల శ్రీనివాస్ బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వేలంలో పాల్గొనే వ్యాపారులు రూ. లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించాలని సూచించారు. వాటర్ ప్లాంట్, సులభ్ కాంప్లెక్స్ నిర్వహణకు వేలంలో పాల్గొనేవారు రూ. 50వేల చొప్పున డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి



ఆర్మూర్‌టౌన్: మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలను పొందిన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్‌లు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జాయింట్ ఐడెంటిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు అభ్యర్థుల వివరాలు సేకరించారు. 850 మంది దరఖాస్తులు చేసుకోగా.. 11 యూనిట్ల రుణాలు మంజూరు చేస్తామన్నారు. రుణాలు పొందిన వారికి ప్రభుత్వం 80% రాయితీ కల్పిస్తుందన్నారు. మెప్మా టీఎంసీ ఉదయశ్రీ, సీవోలు సంతోష్, రాజలింగం, ఆర్పీలు ఉన్నారు.